రేపటి నుంచి ఓటరు స్లిప్పుల పంపిణీ

■ హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

హనుమకొండ, ఏప్రిల్ 23: ఈనెల 25 నుంచి మే 8వ తేదీ వరకు హనుమకొండ జిల్లా పరిధిలో ఓటరు సమాచార స్లిప్పులను పంపిణీ చేయనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి పొందిన హనుమకొండ రెవెన్యూ జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పోలింగ్ కేంద్రాల్లో జరిగిన మార్పుల వివరాల జాబితాను గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వాటి ప్రతులను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు సమాచార స్లిప్పులు బీఎల్వోల ద్వారా ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు స్లిప్పులను అందించే ప్రక్రియపై ఆర్డీవోలు స్థానిక తహసీల్దార్ల ద్వారా శిక్షణ ఇవ్వాలని సూచించారు. మారిన పోలింగ్ కేంద్రాల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులు సంబంధిత పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు తెలియజేయాలని కోరారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్ పశ్చిమ, పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలు కల్పించాలన్నారు. వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు వెంకటేశ్, నారాయణ, పౌర సరఫరాల శాఖ విజిలెన్స్ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమారాణి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రసాదరావు, నాయబ్ తహసీల్దార్ రామకృష్ణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీనివాస్‌రావు, రావు అమరేందర్‌రెడ్డి, శ్యాంసుందర్, మణి, ఎండీ నేహల్, రజినీకాంత్, కుమారస్వామి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

పరకాల : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించి, పోలింగ్ నిర్వహణలో భాగంగా సరైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయంలో పలువురు ఎన్నికల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని పోలింగ్ కేంద్రాలను మార్చినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్ సౌకర్యం, ర్యాంపు, మంచినీటి వసతులు చేసినట్లు తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో ఈవీఎంలను భద్రపరిచేందుకు సిద్ధం చేసిన స్ట్రాంగ్ రూం సిద్ధం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ భాస్కర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలు నమ్మొద్దు

■ ప్రజలు ఆగం కావొద్దు ■ పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

సంగెం, ఏప్రిల్ 23: కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనని, ఆయా పార్టీల నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు ఆగం కావద్దని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మండలంలోని ఎల్గూర్‌రంగంపేట, ఎల్గూర్‌స్టేషన్, నర్సానగర్, బిక్కోజీనాయక్ తండా, గవిచర్ల, తిమ్మాపురం, గాంధీనగర్, కొత్తగూడెం, తీగరాజుపల్లి, షాపురం, లోహిత, రాంచంద్రాపురం, ఆశాలపల్లి, కాపులకనపర్తి, గుంటూరుపల్లిలో మంగళవారం బీఆర్ఎస్ గ్రామ కమిటీ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో చల్లా మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, జడ్పీటీసీ గూడ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య, సంగెం పీఏసీఎస్ చైర్మన్ వేల్పుల కుమారస్వామియాదవ్, సాగర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సదానందం, దొనికెల శ్రీనివాస్, దిలీప్‌రావు, మన్సూర్‌అలీ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంగళ్‌రెడ్డి

రేపు కేంద్ర ప్రభుత్వ విధానాలపై సదస్సు

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 23: కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ హరిత కాకతీయలో ఈనెల 25న ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు సదస్సు నిర్వహిస్తున్నట్లు రాజ్యాంగ పరిరక్షణ జాక్ కన్వీనర్ డాక్టర్ ఎం వెంగళ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సదస్సులో డాక్టర్ ఎం గోపీనాథ్ (భారత్ బచావో జాతీయ నాయకుడు), కిరణ్‌కుమార్ (అడ్వకేట్, అలయెన్స్ డిపెండింగ్ ఫ్రీడం, క్రిస్టియన్ ఆర్గనైజేషన్), పీ ప్రసాద్ (ఇఫ్టూ జాతీయ నాయకుడు), సీఎస్ఆర్ ప్రసాద్ (విశ్రాంత ఉపన్యాసకులు), కన్నెగంటి రవి (రైతు స్వరాజ్యవేదిక నాయకుడు) ప్రసంగిస్తారని వివరించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ (టీపీ జాక్ స్టేట్ కోకన్వీనర్), ఖుస్రుపాషా (దర్గా పీఠాధిపతి) హాజరవుతారని తెలిపారు. ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, న్యూడెమోక్రసీ నున్నా అప్పారావు, టీపీఎఫ్ బీ రమాదేవి, చాపర్తి కుమార్‌గౌడ్, డీ ప్రవీణ్‌కుమార్, ఎండీ రాజ్ మహ్మద్, డాక్టర్ ఎం శంకర్‌నారాయణ, కుమారస్వామి, మల్లేశ్వర్ పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటిని అందించాలి

వేలేరు ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి

వేలేరు, ఏప్రిల్ 23: మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి 200లీటర్ల తాగునీటిని అందించాలని వేలేరు ఎంపీపీ కేశిరెడ్డి సమ్మిరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి 50లీటర్ల తాగునీటిని మాత్రమే పంపిణీ చేస్తున్నారని, వేసవి దృష్ట్యా 200లీటర్లు అందించాలన్నారు. ఎంపీడీవో లక్ష్మీప్రసన్న, వైస్ ఎంపీపీ సంపత్, ఎంపీవో విమల, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE
2nd ADDL JUNIOR CIVIL JUDGE:
MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: KUSHAIGUDA
O.S. No. 267 OF 2023

Between:-
Sangawar Raghuram. ... Plaintiff
AND
Singu Ravi & others ... Defendants
To
2. Gone Kumara Swamy S/o Pedda Rajaiah, Aged about: 48 years, Occ: Business, R/o Vantimamidipally, Vandhannapa, Warangal District.
... Defendant No.2

Please take notice that the Plaintiff has filed suit against you and others suit for Declaration of Title & Recovery of Possession and the same is posted on 08-05-2024 if any person/s having any objections / claims kindly appear either in person or through an advocate in the above said court at 10-30 A.M. on the above said date, as otherwise the matter will be decided accordingly.

// By Order of Court//
Sd/- T. NARSIMHA REDDY
P. PRANAY REDDY, Advocates
H.No.42-593/3, Plot No.1 Part, Road No.3, Green Hills Colony, Moula-ali, Hyderabad - 040
Cell: 9849373312

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME

★I, CHINTALAPUDI CHAITHANYA BHARATHI (New Name), previously called BURRI CHAITHANYA BHARATHI (Old Name), and residing at # H.No. 6-2-79, Kakaji Colony, Hanamkonda, Warangal-506001.
NTW-14394

★I, MITTAPALLY SREEDHAR SWAMY (New Name), previously called MITTAPALLY SREEDHARA SWAMY (Old Name), and residing at # H.No. 3-16-197/6/C/2, Akshara Colony, Road No 6, Opp: Disha Akshara Nilayam, Peddammagadda, Warangal-506007.
NTW-14395

WANTED

jobs Apply Now!

★Wanted PRO's for degree College admissions (22 years Experience College). Contact Immediatly. Cell: 8121554649
NTW-323199

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్. 6K. Ph: 9640258899, 9640468899.
NT-311831

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 23: రాష్ట్ర విద్యా శాఖ నిర్వహించే టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ వేసవి శిక్షణ కోర్సులకు ఈనెల 24 నుంచి 30 వరకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎండీ అబ్దుల్‌హై తెలిపారు. 18 నుంచి 45 ఏళ్లలోపు వారు, పదో తరగతి పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్సుల్లో లోయర్‌గ్రేడ్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని, దరఖాస్తులను జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించాలన్నారు. మిగతా వివరాలకు సంబంధిత www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడాలని, మే 1 నుంచి జూన్ 13 వరకు 42 రోజులు శిక్షణ తరగతులు ఉంటాయని వివరించారు. కాగా, టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ వేసవి శిక్షణ కోర్సులకు ఇన్‌స్ట్రక్టర్లుగా బోధించేందుకు అర్హులైన ప్రభుత్వ ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు డీఈవో డాక్టర్ ఎండీ అబ్దుల్‌హై తెలిపారు. టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ (డైట్ కాలేజీ, హనుమకొండ), డ్రాయింగ్ (కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్, బీఈడీ కాలేజీ, హనుమకొండ), కర్ణాటక సంగీతం (డైట్ కాలేజీ, హనుమకొండ) ఆసక్తి గల వారు దరఖాస్తులను ఈనెల 27లోగా డీఈఓ కార్యాలయంలో సమర్పించాలని కోరారు.

మత్తు పదార్థాల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

విద్యా సంస్థల్లో కమిటీల ఏర్పాటు ■ అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి

ఖిలావరంగల్, ఏప్రిల్ 23: జిల్లాలో గంజాయి, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి అన్నారు. వరంగల్ కలెక్టరేట్‌లో మంగళవారం ఆమె మత్తు పదార్థాల నియంత్రణపై డీసీపీ రవీందర్‌తో కలిసి సమీక్షించారు. యువత వ్యసనాలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యా సంస్థల్లో మత్తు పదార్థాల నియంత్రణపై కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. డీసీపీ రవీందర్ మాట్లాడుతూ గంజాయి రవాణా చేస్తే టోల్‌ఫ్రీ నంబర్ 8712661111కు ఫిర్యాదు చేయాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, డీఈవో వాసంతి, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు, ఏసీపీలు నందిరాం, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

కాపర్ వైర్ దొంగల అరెస్ట్

హసన్‌పర్తి, ఏప్రిల్ 23: ట్రాన్స్‌ఫార్మర్లు, మోటర్లలోని కాపర్ వైర్లను దొంగిలిస్తున్న వారిని అరెస్ట్ చేసినట్లు సీఐ సురేశ్ తెలిపారు. బాహుపేట క్రాస్ వద్ద మంగళవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా వడ్డేపెల్లి పూరిగుట్ట(హనుమకొండ)కు చెందిన భూక్యా రమేశ్, బోడ రాజేందర్, వాంకుడోత్ రాజ్‌కుమార్, గోపగాని ప్రశాంత్, అంబి సురేశ్, భూక్యా నరేశ్, బోడ వినోద్‌కుమార్ ఆటో, మరికొందరు స్కూటీపై వస్తూ పోలీసులను చూసి పారిపోతున్నారు. వారిని పట్టుకొని ఆటో, స్కూటీని తనిఖీ చేశారు. అందులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన కాపర్‌వైరు, ఇనుప సలాకు, మోటర్లను స్వాధీనం చేసుకున్నారు. పలుచోట్ల చోరీలు చేసినట్లు ఒప్పుకున్నారని సీఐ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. దొంగలను పట్టుకోవడంలో ప్రతిభ చూపిన కాజీపేట ఏసీపీ పీ తిరుమల్‌రావు, సీఐ సురేశ్, ఎస్సై రాజు, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతికుమార్, మధు, సల్మాన్‌పాషా, నగేశ్‌ను సీపీ అంబర్‌కిశోర్ ఝా అభినందించారు.

రాష్ట్రస్థాయి సదస్సు పోస్టర్ల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 23: కేయూలో లౌకిక విలువలు-సాహిత్యం అనే అంశంపై ఈనెల 28న ఉదయం 10 నుంచి 6 గంటల వరకు జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి సదస్సు సమూహ-సెక్యులర్ రైటర్స్ ఫోరం రాష్ట్ర స్థాయి సదస్సు పోస్టర్లను వీసీ తాటికొండ రమేశ్ మంగళవారం ఆవిష్కరించారు. రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, విశ్రాంత తెలుగు విభాగ ఆచార్యులు కాత్యాయనీ విద్మహే, జాహ్నవి, హాతీరాం, శ్రీకాంత్, మెట్టు రవీందర్, అమృతారాజ్ పాల్గొన్నారు.

12వేల మంది విద్యార్థులకు కంటి పరీక్షలు

వరంగల్, ఏప్రిల్ 23 : సమగ్ర పాఠశాల విద్యార్థుల కంటి పరీక్షల పథకంలో జిల్లా వ్యాప్తంగా 12,120 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించామని డీఎంహెచ్‌వో సాంబశివరావు తెలిపారు. ఈనెల 8 నుంచి 23 వరకు నిర్వహించిన మొదటి దశ పరీక్షల్లో జిల్లా వ్యాప్తంగా రెసిడెన్షియల్, బీసీ, ట్రైబల్, మైనారిటీ రెసిడెన్షియల్, కస్తూర్బా పాఠశాలలు కలిపి మొత్తం 33 పాఠశాలల్లో 12,120 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు చేసినట్లు వివరించారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి ఇఫ్తాకర్ అహ్మద్ పర్యవేక్షణలో ఆప్తాల్మిక్ అధికారులు రవీందర్‌రెడ్డి, మల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి కంటి పరీక్షలు చేశారు.

నేడు సీఎం రేవంత్‌రెడ్డి రాక

మడికొండ, ఏప్రిల్ 23: వరంగల్ నగరానికి సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం రానున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మడికొండలోని సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన ఓరుగల్లు జన జాతర సభకు ఆయన హాజరు కానున్నారు. మంగళవారం ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, కడియం శ్రీహరి, సీపీ అంబర్ కిశోర్ ఝా, సీఎం సెక్యూరిటీ అధికారులు హెలిప్యాడ్, సభా ప్రాంగణం, పార్కింగ్ తదితర ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. సుమారు 700 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొననున్నారు.

మతోన్మాద బీజేపీని మట్టి కరిపించాలి

శాయంపేట, ఏప్రిల్ 23 : మతోన్మాద బీజేపీని పార్లమెంట్ ఎన్నికల్లో మట్టి కరిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శాయంపేటలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ పబ్బం గడుపుతోందని ఆరోపించారు. నల్ల చట్టాలు తెచ్చి రైతులను నట్టేట ముంచి, 760 మంది రైతులను బలిగొందన్నారు. ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మభ్యపెట్టిన బీజేపీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ కార్మికుల పొట్ట కొడుతున్నారన్నారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ శాయంపేట మండలం మాందారిపేట గుట్టల్లో పేదల భూముల్లో అక్రమంగా క్రషర్లు పెట్టి వ్యాపారం చేస్తున్నాడని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో అరూరికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఏఐసీసీ నాయకుడు వెంకటస్వామి, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, చల్లా చక్రపాణి, పోలెపల్లి శ్రీనివాసరెడ్డి, చిందం రవి పాల్గొన్నారు.

తల్లిని ఇంటి నుంచి గెంటేసిన కొడుకు

వేలేరు, ఏప్రిల్ 23: కన్నతల్లిని కొడుకు ఇంటి నుంచి గెంటేసిన ఘటన మండలంలోని పీచరలో మంగళవారం జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. గోనెల గట్టమ్మకు ఇద్దరు కుమారులు. అన్నదమ్ముల మధ్య ఆస్తి పంపకాల విషయంలో గొడవలు ఉన్నాయి. పెద్ద కుమారుడు గోనెల రాజయ్య వృత్తి రీత్యా మరోచోట జీవిస్తున్నాడు. చిన్న కుమారుడైన గోనెల సుధాకర్ గ్రామంలో నివసిస్తుండగా తల్లి గట్టమ్మ వద్దే ఉంటోంది. ఆస్తి పంపకాల విషయంలో అన్నదమ్ములకు విభేదాలు రాగా, సుధాకర్ తల్లిని ఇంటి నుంచి గెంటేశాడు. ఆమెకు సంబంధించి సామాన్లను బయట విసిరేశాడు. దీంతో తనకు న్యాయం చేయాలని వృద్ధురాలు గట్టమ్మ వేడుకుంటోంది.

బైక్ మెకానిక్ ఆత్మహత్య

ఖిలావరంగల్, ఏప్రిల్ 23: బైక్ మెకానిక్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం వరంగల్, కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ సీఐ నరేశ్ కథనం ప్రకారం.. పోచమ్మమైదాన్‌కు చెందిన బైక్ మెకానిక్ ఎండీ ఇమ్రాన్(22) కొంతకాలంగా అనారోగ్యం బాధపడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెందిన అతడు మైలు రాయి నంబర్ 376/7-5 వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే అధికారుల ఫిర్యాదు మేరకు మృతదేహానికి ఎంజీఎం దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి మృతుడి తండ్రి అబ్దుల్‌ఘనికి అప్పగించినట్లు సీఐ వెల్లడించారు.

ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టిన కారు

■ ఒకరి మృతి.. పలువురికి గాయాలు
■ ఘటనా స్థలిని పరిశీలించిన పెద్ది

ఖానాపురం, ఏప్రిల్ 23: ఆగి ఉన్న ఆటోను కారు ఢీకొట్టిన ఘటనలో ఒకరు మృతి చెందగా, పలువురికి తీవ్రగాయాలైన ఘటన బుధరావుపేటలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. అనారోగ్యంతో బాధపడుతున్న బుధరావుపేటకు చెందిన ఎస్ సులేమాన్(30) హనుమకొండలోని దవాఖానకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని తిరిగి నర్సంపేటకు చేరుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన చాంద్‌బీ, యాకుబీ, ఎలంశెట్టి సరిత, రక్షిత్, బానోత్ రుత్విక్, గూడూరు మండలం మట్టెవాడకు చెందిన ఈక లక్ష్మి వ్యక్తిగత పనులపై నర్సంపేటకు వచ్చి, పనులు ముగించుకుని తిరిగి బుధరావుపేటకు వెళ్లేందుకు పయనమయ్యారు. వీరంతా బుధరావుపేటకు చెందిన సత్యనారాయణ ఆటో ఎక్కారు. ఆటో గ్రామానికి చేరుకోగానే సులేమాన్ దిగి నడుచుకుంటూ వెళ్తున్నాడు. మిగిలిన వారిలో కొందరు ఆటోలోని సామగ్రిని దించుతుండగా, మరికొందరు డ్రైవర్‌కు డబ్బులు చెల్లిస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్ నుంచి కొత్తగూడం వైపు వెళ్తున్న కారు అతివేగంగా వచ్చి ఆగి ఉన్న ఆటోను వెనుక నుంచి బలంగా ఢీకొట్టి అదుపు తప్పి నడుచకుంటూ వెళ్తున్న సులేమాన్‌ను సైతం ఢీకొంది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆటో పల్టీలు కొట్టడంతో డ్రైవర్ సత్యనారాయణతో పాటు ఈక లక్ష్మి, చాంద్‌బీ, యాకుబీ, రుత్విక్, సరిత, రక్షిత్‌కు గాయాలయ్యాయి. యాకూబీ పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్‌కు తరలించారు. మిగిలిన క్షతగాత్రులను నర్సంపేట ఏరియా దవాఖానకు తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో పోలీసులు కారు డ్రైవర్ యూసుఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. నర్సంపేట ఆర్ఎంవోతో మాట్లాడి క్షతగాత్రులను మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆయన వెంట ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మహాలక్ష్మీ వెంకటనర్సయ్య ఉన్నారు.

సులేమాన్ (ఫైల్)
ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నిత్య పెళ్లి కొడుకును కఠినంగా శిక్షించాలి

■ ఇప్పటికే ముగ్గురితో వేర్వేరు కాపురాలు
■ నాలుగో పెండ్లికి సిద్ధమైన మోసగాడు

కాశీబుగ్గ, ఏప్రిల్ 23: గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14వ డివిజన్ సుందరయ్యనగర్‌కు చెందిన ఓ వ్యక్తి ఇప్పటికే మూడు వివాహాలు చేసుకున్నాడని, తాజాగా మరో యువతిని పెండ్లి చేసుకునేందుకు ప్రేమాయణం నడుపుతున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు ఆరోపించారు. సుందరయ్యనగర్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాధితురాలి తల్లిదండ్రులు నిడిగొండ సునీత, శ్యామ్‌సుందర్ వివరాలు వెల్లడించారు. సుందరయ్యగనర్‌కు చెందిన మద్ది రాజేశ్(26) హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. 2022 ఫిబ్రవరిలో వరంగల్ చార్‌బౌళికి చెందిన సుమప్రియను ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఆమెకు తెలియకుండా హైదరాబాద్‌కు చెందిన శ్రావణిని రెండో వివాహం చేసుకుని వేర్వేరుగా కాపురాలు పెట్టాడు. అలాగే, సుందరయ్యనగర్‌కు చెందిన నిడిగొండ సారికతో ప్రేమాయణం కొనసాగించి గత ఫిబ్రవరి నెలలో హైదరాబాద్‌లోని ఆర్య సమాజ్‌లో మూడో వివాహం చేసుకున్నాడు. మూడు పెండ్లిళ్లు చేసుకున్న రాజేశ్ తెలివిగా ముగ్గురిని వేర్వేరు చోట్ల అద్దె ఇంట్లో ఉంచాడు. తాజాగా కరుణ అనే యువతితో ప్రేమాయణం నడుపుతుండగా.. సుమప్రియ, సారిక తల్లిదండ్రుల దృష్టికి వచ్చింది. వెంటనే వారు ఆరా తీయగా రాజేశ్ గతంలో చేసుకున్న పెళ్లిళ్ల విషయం తెలిసింది. సోమవారం సుందరయ్యనగర్‌కు వచ్చిన రాజేశ్‌ను సారిక తల్లిదండ్రులు నిలదీయగా.. వారి కళ్లుగప్పి పారిపోయాడు. వెంటనే బాధిత కుటుంబ సభ్యులు ఇంతేజార్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రేమ పెళ్లిళ్ల పేరుతో అమ్మాయిల జీవితాలతో చెలగాటం ఆడుతున్న రాజేశ్‌ను కఠినంగా శిక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్యామ్‌సుందర్

వధూవరులను ఆశీర్వదిస్తున్న కేటీఆర్, బీఆర్ఎస్ నాయకులు

వధూవరులకు కేటీఆర్ ఆశీర్వాదం

హనుమకొండ, ఏప్రిల్ 23: భారత రాష్ట్ర సమితి కార్మిక విభాగం నాయకుడు ఎంజాల మల్లేశం కుమారుడి రిసెప్షన్ నగరంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో మంగళవారం జరిగింది. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్, మాజీ ఎమ్మెల్యే రాజయ్య పాల్గొన్నారు.

అరూరికి మంద కృష్ణ మద్దతివ్వడం హాస్యాస్పదం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 23: గతంలో అరూరి రమేశ్ హంటర్‌రోడ్డులో తన భూమిని కబ్జా చేశాడన్న మంద కృష్ణ మాదిగ ఇప్పుడు ఆయనకు మద్దతివ్వడం హాస్యాస్పదమని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ అన్నారు. మంగళవారం హనుమకొండ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ ఓ వైపు రాజ్యాంగాన్ని మారుస్తామని ప్రకటన చేస్తుంటే మంద కృష్ణ ఆ పార్టీకి వంతపాడటం విచారకరమన్నారు. కాంగ్రెస్ టిక్కెట్లు ఇవ్వనందుకు మాదిగలు బాధపడుతున్నారని, రాజ్యసభ, ఎమ్మెల్సీ, నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్లు ఎలుకటి జనార్దన్, కవ్వంపల్లి రవి, జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల సురేశ్, మాట్ల రమేశ్, పోషన్న, విజయ్, కుమార్, నరేందర్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా..

ప్రమాదశాత్తు కిందపడి ఒకరి మృతి ■ జయంత్యుత్సవాల్లో అపశ్రుతి

కొడిమ్యాల, ఏప్రిల్ 23: ఆర్టీసీ బస్సు ఎక్కుతుండగా, ప్రమాదవశాత్తు కిందపడి ఒకరు మృతి చెందారు. మంగళవారం ఈ ఘటన జగిత్యాల జిల్లా కొండగట్టులో జరుగగా, హనుమాన్ చిన్న జయంత్యుత్సవాల్లో అపశ్రుతి చోటుచేసుకున్నది. హెడ్ కానిస్టేబుల్ సౌందర్య కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు పరిధిలోని ఎన్జీతండాకు చెందిన అసవత్ లక్ష్మణ్(55) కుటుంబ సభ్యులతో కలిసి కొండగట్టు అంజన్న క్షేత్రానికి వచ్చాడు. డబ్బుతిమ్మాయిపల్లి శివారులోని బొజ్జపోతన్న ఆలయం వద్ద పార్కింగ్ స్థలం నుంచి గుట్టపైకి ఆర్టీసీ అధికారులు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి బస్సు ఎక్కుతుండగా డ్రైవర్ అజాగ్రత్తగా నడపడంతో లక్ష్మణ్ కిందపడిపోయాడు. అతడి రెండు కాళ్ల పైనుంచి బస్సు వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని దవాఖానకు తరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. లక్ష్మణ్ కొడుకు మోషన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సౌందర్య చెప్పారు.

'మాదిగలను మోసం చేస్తున్న కడియం'

కాశీబుగ్గ, ఏప్రిల్ 23: జనాభా ప్రకారం అధికంగా ఉన్న మాదిగలను రాజకీయంగా అణగతొక్కిన కడియం శ్రీహరి మోసం చేస్తున్నారని, ఆయనకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని వరంగల్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్ హెచ్చరించారు. తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారంటీలను విస్మరించిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు డిపాజిట్లు రావన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, బుద్దె శ్రీనివాస్, స్వరూప, జితేందర్, లింగం కోటి, ఆకుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

27న హిందూ రావణసేనా వాహిని అంకురార్పణ సభ

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 23: ఇంటర్నేషనల్ హిందూ రావణసేనా వాహిని అంకురార్పణ సభ ఈనెల 27న సాయంత్రం 5.45గంటలకు హరిత కాకతీయలో నిర్వహిస్తున్న ట్లు కోఆర్డినేటర్ డాక్టర్ అరూరి సుధాకర్ తెలిపారు. మంగళవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ద్రవిడ భూమిని అద్భుతంగా పరిపాలించిన రావణ ప్రజాపతిపై చెడుగా మార్చేందుకు జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు ఇంటర్నేషనల్ హిందూ రావణసేనా వాహిని ఆవిర్భవించనున్నట్లు తెలిపారు.

రెండు ప్రైవేట్ దవాఖానల సీజ్

నెక్కొండ, ఏప్రిల్ 23: నెక్కొండలో లింగనిర్ధారణ పరీక్ష, అబార్షన్ చేసిన రెండు ప్రైవేట్ దవాఖానలను డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రకాశ్‌రావు మంగళవారం సీజ్ చేశారు. గూడూరు మండలానికి చెందిన రవళి ఇద్దరు ఆడపిల్లల తర్వాత మళ్లీ గర్భం దాల్చింది. ఆమె నెక్కొండలోని ఉపేందర్ హాస్పిటల్‌కు వెళ్లగా డాక్టర్ పార్దు లింగనిర్ధారణ పరీక్ష చేసి ఆడపిల్లగా నిర్ధారించాడు. వెంకటేశ్వర స్మారక వైద్యశాలలో డాక్టర్ నమస్కారం అబార్షన్ చేశాడు. దీంతో రవళికి అధిక రక్తస్రావమై పరిస్థితి సీరియస్‌గా మారింది. వెంటనే ఆమెను హనుమకొండకు తరలించారు. ఈ విషయమై గూడూరు పీహెచ్‌సీ వైద్యాధికారి యమున నెక్కొండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో ఇద్దరు డాక్టర్లపై కేసులు నమోదైన విషయం తెలిసిందే. డిప్యూటీ డీఎంహెచ్‌వో వెంట ప్రోగ్రాం అధికారి డాక్టర్లు ఆచార్య, సుమంత్, సబ్ యూనిట్ అధికారి నంద, సూపర్‌వైజర్ యాకస్వామి, సంజయ్ ఉన్నారు.

కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా వెళ్లే పలు రైళ్ల రద్దు

కాజీపేట, ఏప్రిల్ 23: సికింద్రాబాద్ రైల్వే డివిజన్ పరిధిలోని పలు స్టేషన్లలో ఇంటర్ లాకింగ్, రోలింగ్, సాంకేతిక పనులు కొనసాగుతున్నందున రైల్వేశాఖ కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా నడిచే పలు ప్రయాణికుల రైళ్లను ఈనెల 29 నుంచి మే 22 వరకు రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-గుంటూర్-సికింద్రాబాద్ మధ్య నడిచే ఇంటర్ సిటీ, గుంటూర్ జంక్షన్-సికింద్రాబాద్-గుంటూరు జంక్షన్ వరకు నడిచే గోల్కొండ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్- విజయవాడ- సికింద్రాబాద్ మధ్య నడిచే శాతవాహన ఎక్స్‌ప్రెస్ రైళ్ల రాకపోకలు, ఈనెల 29 నుంచి మే 10 వరకు, మే 16 నుంచి 22 వరకు రద్దు పరిచారు. తిరుపతి-సికింద్రాబాద్ మధ్య ప్రతి ఆదివారం నడిచే 07481 స్పెషల్ రైలు ఈనెల 28, మే 5, 19 తేదీల్లో, సికింద్రాబాద్- తిరుపతి మధ్య ప్రతి సోమవారం నడిచే 07482 స్పెషల్ రైలును ఈనెల 29, మే 6, 20న రద్దు చేశారు. వరంగల్- సికింద్రాబాద్, సికింద్రాబాద్-కాజీపేట రైల్వే జంక్షన్ల మధ్య నడిచే పుష్‌పుల్ రైళ్లను మే 3, 4 తేదీల్లో రద్దు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు.

ఆధ్యాత్మిక భావనతో మెలగాలి

దామెర/కాజీపేట/కమలాపూర్/హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 23: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో మెలగడం వల్లే సుఖశాంతులు కలుగుతాయని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పులుకుర్తిలో అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం వైభవంగా జరిగింది. ముఖ్యఅతిథులుగా చల్లా, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి హాజరుకాగా అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. వారు అభయాంజనేయస్వామికి విశిష్ట పూజలు చేసి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడారు. మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, ఎంపీటీసీ గోవిందు సంధ్యా అశోక్, మాజీ ఉపసర్పంచ్ మెంతుల రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గండు రామకృష్ణ, ముదిగొండ కృష్ణమూర్తి, జానపట్ల సుమలత, దురిశెట్టి రమేశ్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, అర్చకులు శ్రీనివాసాచార్యులు, అఖిల కుమారాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విజయోత్సవ ర్యాలీ

పోచమ్మమైదాన్/కాశీబుగ్గ/కరీమాబాద్/మడికొండ, ఏప్రిల్ 23: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం వరంగల్ నగరంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఛత్రపతి శివాజీ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కొత్తవాడ 80 ఫీట్ల రోడ్డు మార్గంలో వేడుకలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, సురేశ్‌కుమార్ జోషి, ఎంజీఎం విశ్రాంత ఆర్ఎంవో బందెల మోహన్‌రావు పాల్గొన్నారు. అలాగే, దేశాయిపేట, సీకేఎం కాలేజీ రోడ్డులో బైక్ ర్యాలీని ఎంజీఎం రిటైర్డ్ ఆర్ఎంవో డాక్టర్ బందెల మోహన్‌రావు ప్రారంభించారు. కాశీబుగ్గలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో మహాన్యాసక పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. కరీమాబాద్‌లో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర కరీమాబాద్ ప్రాంతంలో కనులపండువగా సాగింది. మడికొండలో ఛత్రపతి శివాజీ సేన ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వేణుగోపాలస్వామి ఆలయం నుంచి కాజీపేట బాపూజీనగర్ బ్రిడ్జి వరకు ర్యాలీ కొనసాగింది.

ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు